"ముద్దబంతి పువ్వులో మూగ కళ్ళ ఊసులో"
- మూగ మనసులు నుంచి

ముద్దబంతి పువ్వులో మూగ కళ్ళ ఊసులో
వెనక జన్మ బాసలూ ఎందరికీ తెలుసులే?

పూలదండలో దారం దాగుందని తెలుసును
పాలగుండెలో ఏదీ దాగుందో తెలియునా...
నవ్వినా... ఏడ్చినా... కన్నీళ్ళే వస్తాయి
ఈ కన్నీటెనకాల ఏముందో తెలుసునా //ముద్దబంతి పువ్వులో..//

మనసు మూగదే కాని బాషున్నది దానికి
చెవులుండే మనిషికీ వినిపిస్తుందా ఇది?
ఎద మీద ఎద బెట్టి సొదలన్నీ వినుకో
వినుకొనీ బ్రతుకునూ ఇంపుగా దిద్దుకో //ముద్దబంతి పువ్వులో..//

ముక్కోటి దేవుళ్ళూ మురిసి చూస్తుంటారు
ముందు జన్మ బంధాలూ ముడి వేసి పెడతారు
కన్నోళ్ళా కన్నీళ్ళు కడుపు తీపి దీవెనలు
ఈ మూగమనసు బాసలు మీకిద్దరికీ సేతలు //ముద్దబంతి పువ్వులో...//

Thanks to Vijaya Saradhi Jeedigunta for corrections
